ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఎరువుల దుకాణాలలో
విస్తృత తనిఖీలు

వ్యవసాయ అధికారులతో

కలిసి పోలీసుల పరిశీలన

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న తాలూకా సిఐ విజయకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న వ్యవసాయ పనుల నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులకు ఉన్న అధిక డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, కొంతమంది వ్యాపారులు యూరియా నిల్వలు చేసి బ్లాక్ మార్కెట్‌కు విక్రయిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో ముందస్తుగా జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో మంగళవారం జిల్లాలోని మొత్తం 121 ఎరువుల దుకాణాలు, ఎరువుల గూడెములు, పి.ఎ.సి.యస్ గూడెంలు, మరియు పలు ప్రదేశలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్టాక్ నమోదు, పీఓఎస్ యంత్రాల్లో నమోదైన వివరాలు, పంపిణీ రిజిస్టర్లు, విక్రయ పత్రాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి సారించి, అవి బ్లాక్ మార్కెట్‌కి వెళ్లకుండా అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

దుకాణాల్లోని వాస్తవ నిల్వలు మరియు పీఓఎస్ యంత్రాల్లో నమోదైన స్టాక్ మధ్య తేడాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. యూరియా సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు, ఎరువుల నిల్వలు మరియు పంపిణీ విధానాలను నిశితంగా పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణం తమ స్టాక్ వివరాలను పీఓఎస్ యంత్రంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, వాస్తవ నిల్వలు మరియు రికార్డుల మధ్య ▶ 2లో

బర్లీ పొగాకు కొనుగోళ్లు
అరకొరగానే.!

- 42కి గానూ 6 కేంద్రాల ద్వారానే కొనుగోలు
- గోదాముల కొరతతో రైతులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో రైతులు సాగు చేసిన నల్ల బర్లీని కొనేందుకు పొగాకు కంపెనీలు ముందుకు రాకపోవడంతో రైతుల వద్ద నిల్వ ఉన్న నల్లబర్లీని రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ప్రభుత్వరంగ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా కొనేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు రూ.290 కోట్ల నిధులను ఇందుకోసం వెచ్చిస్తున్నట్లు ప్రారంభంలో ప్రకటించింది. ఈ మేరకు దశల వారీగా పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత జూన్ నెలలో కొనుగోలు ప్రారంభించేనాటికి జిల్లాలో 74 వేల మెట్రిక్ టన్నుల వరకు బర్లీ పొగాకు నిల్వలు రైతుల వద్ద ఉన్నట్లు అంచనాలు వేశారు. ఇందులో 30 వేల మెట్రిక్ టన్నుల వరకు ప్రైవేట్ వ్యాపారులు కొంటారని భావించారు. మార్క్‌ఫెడ్ ద్వారా 25 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనాల్సి ఉంటుందని అంచనా వేశారు. కానీ అధికారులు అనుకున్న మేర కొనుగోలు జరగలేదు.

ప్రభుత్వం కూడా ప్రైవేట్ వ్యాపారులు, కంపెనీల వారిపై ఒత్తిడి పెట్టి బర్లీ పొగాకు కొనిపించలేకపోయింది. ఈ కారణంగా పొగాకు కొనుగోలు భారమంతా మార్క్‌ఫెడ్‌పై పడింది. కానీ కొనుగోలు చేసిన నల్లబర్లీ పొగాకును నిల్వ చేసేందుకు కావసిన గోదాములు అందుబాటులో లేకపోవడంతో వాటి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు వెతుకులాట మొదలు పెట్టారు. ప్రభుత్వ రంగంలో సరిపడినంత గోదాములు లేకపోయాయి. దీంతో పొగాకు కొనుగోలు మొదలు పెట్టిన కొద్ది రోజులకే గోదాములు నిండుకోవడంతో కొనడం నిలిపివేశారు.

జిల్లాలోని పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, అద్దంకిలోని తమ్మవరం, కొరిశపాడులోని గోదాములు నిండాయి. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1,100 టన్నుల బర్లీ పొగాకును కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది.జిల్లాలో 42 కేంద్రాలకు గాను, ప్రస్తుతం ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు 300 మంది రైతుల నుంచి 600 టన్నులు పొగాకును కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.. కానీ అది ఆచరణకు నోచుకోవడం లేదు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. గోదాములు అందుబాటులోకి రావాలంటే ఇప్పటివరకు కొనుగోలు చేసిన పొగాకును ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. పొగాకును నిల్వ చేసి భద్రపరచడానికి నాలుగు ప్రాసెసింగ్ కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గోదాముల నిల్వ సామర్థ్యం జిల్లాలో లేకపోతే పక్కనే ఉన్న జిల్లాలో గోదాములకు వాటిని తరలించాలి. రైతుల నుంచి కొనుగోలు చేసిన బర్లీ పొగాకు నిల్వ చేయడానికి 18 వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గోదాములను గుర్తించినట్లు చెబుతున్నారు. జిల్లాలో నిండి పోయిన గోదాముల నుంచి పొగాకును ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని గోదాములకు పొగాకును తరలించాల్సి ఉంది. అలా చేస్తేనే జిల్లాలో ఉన్న గోదాములు అందుబాటులోకి వస్తాయి. ఇలా జరిగితేనే రైతులు అవసరాల మేర పొగాకు కొనుగోలు ఉంటుంది.

పత్తిపై దిగుమతి సుంకం..
రద్దు ఉత్తర్వు ఉపసంహరించాలి

- ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంటును రద్దు చేయాలి
- రూ.2 లక్షల వరకు రైతులకు రుణాలు మాఫీ చేయాలి
- యూరియా కొరత తీర్చాలి
- సంయుక్త కిసాన్ మోర్చా ధర్నాలో వక్తల డిమాండ్

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పత్తి దిగుమతిపై 11 శాతం దిగుమతి సుంకం రద్దు చేస్తూ.. 2025 ఆగస్టు 19న కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏపీ రైతుసంఘం (మల్లయ్య లింగం భవన్) జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు జుజ్జూరి జయంతిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హాజరై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15న ప్రధాని మోడీ ఎర్రకోటపై స్వాతంత్ర దినోత్సవ సందేశంలో దేశంలోని రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్యకారుల కోసం కట్టుబడి ఉన్నట్లు ప్రకటించినా.. నాలుగు రోజులు గడవక ముందే ఆగస్టు 19న కేంద్ర ప్రభుత్వం పత్తిని దిగుమతికి 11 శాతం సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిందని దుయ్యబట్టారు. రైతుల ప్రయోజనాలను అమెరికా సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టినట్లు ధ్వజమెత్తారు.

పత్తి దిగుమతి సుంకం తొలగింపు దేశీయ ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతాంగం పండించిన పత్తికి ధరలు తీవ్రంగా తగ్గిపోతున్నాయన్నారు. పత్తి దిగుమతి సుంకం ఎత్తి వేయడం వల్ల దేశంలోని ఆరు కోట్ల మంది పత్తి రైతుల కుటుంబాల జీవనోపాధిని మరింత కుంగతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నానాటికీ పతనమవుతున్న ధరలు, అధిక రుణ భారం కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రూ.87,339 కోట్లు ఎరువుల రాయితీని తగ్గించిందన్నారు. ఫలితంగా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కారులో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయని అన్నారు. కొద్దిమంది కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణాలు రద్దు చేసిన కేంద్రం ▶ 2లో

నరేగా పెండింగ్ నిధులు
రూ.10 కోట్లు విడుదల

ప్రజాశక్తి-టంగుటూరు

గత ప్రభుత్వం కేవలం కక్షతో నిధులివ్వ కుండా.. పనులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసిందని, ప్రకాశం జిల్లాకు నరేగా పెండింగ్ నిధులు రూ.10 కోట్లు విడుదలయ్యాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. నిధులు విడుదలకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ త్వరలో ఈ నిధులు పనులు చేసిన వారి ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం కక్షతో నిధులివ్వ కుండా పనులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తాము చెప్పిన మాట ప్రకారం పెండింగ్ నిధులు చెల్లిస్తున్నామ న్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలన లోనే ప్రకాశం జిల్లాలో రూ.170 కోట్లతో నరేగాలో అభివృద్ధి పనులు చేశామని, పంచా యతీరాజ్ లో రూ.140 కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించామన్నారు.

వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బూచేపల్లి, ఇతర నాయకులు

సంక్షేమ పాలనకు చిరునామా 'వైఎస్‌ఆర్'

▶ 6లో

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ

ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి: సిఐటియు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం సిఐటియు మండలం మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో జి రాజారామయ్య, లాబాను, సుబ్బారావు, సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను హరిస్తూ కార్పొరేటర్ లబ్ధి చేకూర్చే విధానాలు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. సిఐటియు మండల కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. లాబాను, సుబ్బారావు, జి రాజారామయ్య, నాగరాజుకుమారి, అరుణకుమారి, జై కుమారి, టి సుశీల, నాగమ్మ, మరియమ్మ, ఆదిలక్ష్మి, మోజెస్, ఈశ్వర్‌రెడ్డి, సామేలు, బి వెంకటేశ్వర్లు, దమ్ము చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో విస్తృత తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి తేడాలు ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తేడాలు ఉంటే, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి (గరిష్ట చిల్లర ధర)కి మించి అదనంగా విక్రయించరాదని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కత్రిమ కొరత సష్టించి, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, సహదయంతో వ్యవహరించి వారికి అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలని హితవు పలికారు. రైతులు మోసపోవకుండా ఉండేందుకు, ప్రతి ఎరువుల బస్తా విక్రయానికి రసీదు ఇవ్వాలని పోలీసు అధికారులు సూచించారు.

ఎరువులు, పురుగుమందుల విషయంలో ఏవైనా అక్రమాలు జరిగినట్లు గమనిస్తే, వెంటనే ప్రజలు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రైతులకు పోలీసులు అండగా ఉంటామన్నారు.

ఈ ఆకస్మిక దాడులు వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచేందుకు, బ్లాక్ మార్కెట్ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దోహదపడతాయని పోలీసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

రద్దు ఉత్తర్వు ఉపసంహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోట్లాది మంది అన్నదాతల రుణాలు కేవలం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతుల రుణాలు రూ.2 లక్షల కోట్లు ఉంటాయని పేర్కొన్నారు. అయితే రైతుల రుణాలు మాఫీ చేస్తే బ్యాంకులు దివాలా తీస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 11 సంవత్సరాల కాలంలో దేశంలోని కార్పొరేట్ల రూ.26 లక్షల కోట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. అప్పుడు బ్యాంకులు దివాలా తీయలేదా అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని ప్రశ్నించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు మేరకు కేంద్ర ప్రభుత్వం సి2 ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరకు చట్టపరమైన హామీ వాగ్దానాన్ని అమలు చేయకుండా మోసం చేసిందని దునుమాడారు. గత పది సంవత్సరాల కాలంలో సీసీఐ, నాఫెడ్ ద్వారా సగటున 13 శాతం పత్తిని మాత్రమే సేకరించిందన్నారు. 87 శాతం ఉత్పత్తులు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో దేశీయ రైతాంగం భారీగా నష్టపోయిందన్నారు. 2024-25 సంవత్సరంలో పత్తి ద్వారా దేశీయ రైతాంగానికి రూ. 18,850 కోట్ల మీద నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సి 2 ప్లస్ 50 శాతం మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ.10,075కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సేకరించిన పత్తికి ఎనిమిది గంటల లోపు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ 2014 నుండి రైతు ఆత్మహత్య లకు ప్రభావితమైన కుటుంబాలను ప్రత్యేక ఉపశమన ప్యాకేజీ ద్వారా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల పిల్లలకు పూర్తి ఉచిత విద్య, జీవనోపాధి కల్పన, మరణించిన రైతుల పూర్తి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ యంత్రాలతో సహా ఎసెన్షియల్ ఫార్మ్ ఇన్పుట్లపై అన్ని పన్ను భారాలు, ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకునేందుకు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ రైతాంగ ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ధర్నా అనంతరం డిఆర్ఓ ఓబులేసుని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండ్రగుంట సుబ్బారావు, అభ్యుదయ కవి పిన్నిక శ్రీనివాస్, రెడ్ స్టార్ సుబ్బారావు, ఎన్ జార్జ్, పిడిఎస్యు రాజశేఖర్, ఓపిడిఆర్ నాయకులు ప్రసాద్, కోపర్తి నరసింహారావు పాల్గొన్నారు.

యూటీఎఫ్‌లో చేరిన ఉపాధ్యాయుడికి సభ్యత్వం ఇస్తున్న జిల్లా నాయకత్వం

యుటిఎఫ్‌లో చేరిక

ప్రజాశక్తి-పొదిలి

వైఎస్ఆర్‌టిఎఫ్‌లో పనిచేసిన కోవెలకుంట్ల నారాయణ అనే ఉపాధ్యాయుడు యుటిఎఫ్‌లో చేరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం లో మంగళవారం రాత్రి యుటిఎఫ్ పొదిలి మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైఎస్ఆర్‌టి ఎఫ్‌లో పనిచేసిన కోవెలకుంట్ల నారాయణ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్ పోరాట పటిమ, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి పట్ల ఆకర్షితుడనై ఈ సంఘంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కృషిలో తాను కూడా భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై ద్వారా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుజ్జిబాబు, పొదిలి మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పాలడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గంట ఆంజనేయరెడ్డి, శివారెడ్డి, పోలు శ్రీనివాసరెడ్డి, భీంపాటి శ్రీనివాసరెడ్డి, రవీంద్ర, శ్రీను, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,KATTHULAPALLY SRINIVAS REDDY(Old Name) S/o.THIRUPATHI REDDY Residing at D.No.26-042-251, Flat No.203,2nd Floor,Dheeraj Bhagyanagar Residency, Bhagya Nagar 3rd Line,Ongole,Prakasam District, Andhra Pradesh. I have chaged my name as KATTHULAPALLI SRINIVASA REDDY(New Name) S/o. THIRUPATHI REDDY Hence After my name is known as KATTHULAPALLI SRINIVASA REDDY (New Name) S/o. THIRUPATHI REDDY will be applicable for all purpose

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు
G.W.O.P.No. 21/2024

Between:
నల్లమల్లి సౌజన్య దేవి ...పిటీషనరు
వర్సెస్
నల్లమల్లి రామ్ కుమార్ ...రెస్పాండెంట్

నల్లమల్లి సాయి స్మరణ్ మరియు నల్లమల్లి సాయి సురేష్ లకు తను గార్డియన్ అని నల్లమల్లి సౌజన్య దేవి పై నెంబర్ పిటిషన్ దాఖలు చేసి మైనర్లు అయిన సాయి స్మరణ్, సాయి సురేష్‌ల పేరున ఉన్న షెడ్యూలు దాఖలా ఆస్తిని వారి విద్య మరియు ఇతర అవసరముల నిమిత్తం విక్రయించుటకు అనుమతి కోరియున్నారు. కాన సదరు అనుమతి ఇచ్చుటకు ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తేది: 06-10-2025 ఉదయం గం॥ 10-30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్.డి. యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పోతురాజుపాలెం, అన్నవరప్పాడు 6వ వార్డు, 6వ బ్లాకు, సర్వేనెం. 105 రులో య.8-52 సెంట్లలో య. 2-49 సెంట్లలో నాకు హక్కు గల ప్లాను దాఖలా ప్లాటు నెం. 87 రులో తూర్పు వైపున 45 గదుల 13 చ.అ.లు ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు : 40 అ.లు వెడల్పు గల రోడ్డు
- యీదిశ 50 అ.లు
దక్షిణం : 40 అ.లు వెడల్పు గల రోడ్డు
- యీదిశ 65 అ.లు.
పడమర : యీ నెంబరులోని నిల్వ ఖాళీ స్థలం
- యీదిశ 50 అ.లు.
ఉత్తరం : ప్లాటు నెం. 88 రు దాఖలా స్థలం
- యీదిశ 65 అ.లు.

ఈ హద్దులలోని 3250 చ.అ.లు లేక 361.1 చ.గ.లు లేక 45 గదుల 13 చ.అ.లు ఖాళీ స్థలము

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కనపర్తి నాగేశ్వరరావు,
అడ్వకేట్, ఒంగోలు.
సెల్: 9703102929

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.192/2025 in O.S.No.14/2019
జంపు ఆదిశేషు ... పిటీషనర్/వాది
Vs
నాగుబోయిన నాగభూషణం ... రెస్పాండెంట్/ప్రతివాది
To
నాగుబోయిన నాగభూషణం
S/o. సుబ్బారావు, **R/o.** మేదరమెట్ల గ్రామం & పోస్ట్, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా (బాపట్ల జిల్లా).

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది: 06-10-2025 న ఉదయం గం॥10:30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంట్ ద్వారా గానీ హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 06-10-2025

ఇట్లు: **శ్రీ జీ.టి. శివశర్మ**
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
దరిశి
తేది : 02-09-2025

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
O.S.No.315/2024
మాచవరపు రమాదేవి ...వాది
Vs.
నాగబోయిన మల్లిఖార్జున ...ప్రతివాది
ప్రకటన
To:
నాగబోయిన మల్లిఖార్జున S/o. లేటు పున్నారావు, D.No.6-75, కురంబావి సెంటర్, ద్రోణాదుల గ్రామం, మార్టురు మండలం, బాపట్ల జిల్లా.

పై దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీచేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 04-09-2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియ జేయవలెను. లేని ఏడల పై దావా ను మీ పరోక్ష మందు తీర్మానించెదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు,
వాది తరపు న్యాయవాదులు.

CPC ఆర్డర్ 21 రూల్ 64,66 వేలంనోటీసు
ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No : 81/2023 in OS No : 403/2016
సోమిశెట్టి మధుసూదనాంబ ...D.H.R.
వర్సెస్
గొల్లా మల్లిఖార్జున రావు మరియు వగైరాలు ..JDRs
To.
2. గొల్లా రాధా పరిమల,
W/o. లేటు గొల్లా మల్లిఖార్జునరావు.
3. గొల్లా అజయ్ చరణ్ తేజ,
S/o. లేటు గొల్లా మల్లిఖార్జునరావు.
4. గొల్లా జ్యోస్న, D/o. లేటు గొల్లా మల్లిఖార్జునరావు
పై 2 నుంచి 4ల వారి
నివాసం: ప్లాట్ నెంబర్ 506, సాయి నిధి అపార్ట్‌మెంట్, సంతపేట, ఒంగోలు 1.

ఈ నెంబర్ లోని DHR E.P బాకీని రాబట్టుకొనుటకు E.Pషెడ్యూలు ఆస్థిని వేలం వేయించుట ద్వారా వసూలు చేసుకొను నిమిత్తం E.Pని దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది: 22-09-2025కి వాయిదా వేసినారు. మీరు వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలిపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమందు నందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 22-09-2025 **ఇట్లు**
ఒంగోలు
నల్లూరి సత్య శ్రీనివాసులు,
DHR తరపున అడ్వకేటు,
MM రోడ్డు, ఒంగోలు
సెల్ నెం: **94405 17332**

ఒరిజినల్ దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం, రామకూరు గ్రామానికి చెందిన గుంటుపల్లి గిరిబాబు తండ్రి చంద్రమౌళికి సంబంధించిన నకలు దస్తావేజులు పోయినవి. దస్తావేజుల నెం 635/1984. మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన ఈ ఆస్తి వివరాలు సర్వేనెంబర్ 13/1లో 0.60 సెంట్లు. 438/1లో ఎ.2.75 సెంట్లు. గత నెల అనగా 24-08-2025న రామకూరు గ్రామం నుండి జె.పంగులూరు వెళుతుండగా మధ్యలో ముప్పవరం గ్రామంలో పోయినవి. ఈ దస్తావేజుల బ్యాగ్ ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
గుంటుపల్లి గిరిబాబు
తండ్రి చంద్రమౌళి
రామకూరు గ్రామం,
జె పంగులూరు మండలం, బాపట్ల జిల్లా
మొబైల్ నెం :9490012106

నోటీసు U/or.21, R.97, 98 of CPC
చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.169/2024 IN E.P. 15/2022 IN O.S.NO. 20/2017
Between:
నారిశెట్టి సుబ్బులు ...పిటిషనర్ (Claimant)
VS.
1. శిఖాకొల్లి రోశమ్మ
2. శిఖాకొల్లి నాగలక్ష్మి ...రెస్పాండెంట్స్
To:-
R2:- శిఖాకొల్లి నాగలక్ష్మి,
W/o. లేటు రంగనాయకులు, డోర్ నెం:11-25,
పాపరాజుతోట, చీరాల.

పై నెంబర్ పిటిషనును, పెటిషనర్ EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి సంబంధించి తనకి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలవని, Judgement Debtor కి ఈ పిటిషన్ షెడ్యూలు ఆస్తిని వేలం వేసే హక్కు లేదని మరియు ఈ కోర్టులో పెండింగులో ఉన్న EP.No.15/2022 in OS.No.20/2017 నందు తదుపరి చర్యలనన్నిటినీ నిలిపివేయవలసినదిగా (STAY) కోర్టువారిని కోరుచూ దాఖలు చేసియున్నది. ఇందు నిమిత్తమై మీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది10-09-2025 వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ చేయుటమైనది.

(కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు)

బండారుపల్లి హేమంత్ కుమార్
అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)
చర్చి కాంపౌండ్, చీరాల - 523157
Cell : 9440242350

నోటీసు U/or.21, R.54 of CPC
చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 16/2023 IN O.S.NO. 284/2021
Between:
చిన్ని లీలాధారరావు, తండ్రి వెంకటస్వామి, వయసు 56 సం॥లు, హిందూ, వ్యాపారము మరియు నివాసం MGC హౌసింగ్ కాలనీ, చీరాల ...డిక్రీహోల్డర్
VS
పేర్ల అరుణ వగైరా ...జడ్జిమెంట్ డేటార్స్
TO:-
1. పేర్ల అరుణ, భర్త లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త,
చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.
2. పేర్ల లక్ష్మి, కుమారి, భర్త రాఘవయ్య,
చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి
3. పేర్ల పవన్, తండ్రి లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త,
చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి
4. పేర్ల రాఘవగుప్త, తండ్రి లేట్ సుబ్రహ్మనేశ్వర గుప్త,
చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటీ,
5. పేర్ల పద్మలత, ఏముద్దాల పద్మలత, భర్త పృధ్వీ కాశి విశ్వనాథ్,
చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.

పై నెంబర్ EP ని డిక్రీ హోల్డర్ అయిన చిన్ని లీలాధారరావుగారు, EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను జప్తు చేసిన అనంతరం వేలం వేసి, వచ్చిన సొమ్మును ఇప్పించవలసినదిగా కోర్టువారిని కోరుచూ, దాఖలు చేసియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది.14-10-2025వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయుటమైనది.

(కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు)

బండారుపల్లి హేమంత్ కుమార్
అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)
చర్చి కాంపౌండ్, చీరాల 523157
Cell: 9440242350

ప్రజాశక్తి
బుధవారం 3 సెప్టెంబర్ 2025

యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు

టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మంగళవారం స్థానిక పిటిఎస్ కళ్యాణ మండపంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర దిశగా పయనిస్తుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి జాబులు ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపుగా అన్ని రకాలుగా లక్ష మందికి జాబులు వచ్చాయని అదే విధంగా మెగా డీఎస్సీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. 35 కంపెనీలు ద్వారా దాదాపుగా 2 వేల ఉద్యోగాలు కల్పించినట్లు ఆమె తెలిపారు. జాబ్ మేళాలు కొనసాగిస్తామన్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్, నారపుశెట్టి పాపారావులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ చైర్మన్ దానం నాగవేణి, సుబ్బారావు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రవితేజ, ఎంప్లాయిమెంట్ అధికారి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మోడీ ఆంజనేయులు, బిజెపి నాయకులు తిండి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ తలారి కోటయ్య, ఎన్ఎస్పి దర్శి-2 అధ్యక్షుడు కామిరెడ్డి వెలుగొండారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు యాదగిరి వాసు, పుల్లల చెరువు చిన్న, మోడీ వెంకటేశ్వర్లు, శోభారాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

గుంతలమయమైన రహదారి

అధ్వానంగా డిజిపేట రోడ్డు

అడుగుకో గుంతతో ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

మండల కేంద్రమైన సీఎస్‌పురంలో డిజిపేట వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు అధ్వానంగా ఉండి పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రహమత్ నగర్ వద్ద ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లే రోడ్డు వద్ద నుంచి బెల్లంకొండ విద్యాసంస్థల వరకు దాదాపు 200 మీటర్ల మేర ఉన్న ఈ ఆర్అండ్‌బి రోడ్డు మొత్తం పెద్దపెద్ద గుంట గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కారణంగా ఈ గుంటలలో నీరు చేరడంతో ఆ ప్రాంతం మొత్తం మురికిమయమై పాదచారులకు వాహనదారులకు తీవ ఇబ్బందులు కలగ చేస్తున్నది. దాదాపు 6 నెలలకు ఇదే పరిస్థితి నెలకొనడంతో పరిసర ప్రాంతాల గృహాల యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డుకు అప్పుడ ప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం తప్ప శాశ్వత పరిష్కారం చూపించకపోవడంపై అధికారులు, నాయ కులు తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి-పీసీపల్లి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని సేవలను పరిశీలించారు. వైద్యుల బృందంను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. డాక్టర్లు సేవల సంతృప్తికరంగా ఉండటంతో, ఆనందం వ్యక్తం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడకల్ ఆఫీసర్ డాక్టర్ యషిత, ప్రభుత్వ వైద్యురాలు యుమంజుల, సూపర్వైజర్ రేణుకాదేవి, వైద్య సిబ్బంది, మండల టిడిపి అధ్యక్షులు రామయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

ప్రజాశక్తి-పీసీపల్లి, కనిగిరి

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ అన్నారు. కనిగిరి శాటిలైట్ ఎల్ఐసి ఏజెంట్ యూనియన్, ఏఓఐ సిఐటియు అనుభంద 4వ మహా సభలు మంగళవారం సిహెచ్ కొండయ్య అధ్యక్షతన కనిగిరి సిఐటియు కార్యాలయంలో జరిగాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శివయ్య, సిహెచ్ నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్‌లో అనేక సంస్కరణ ప్రవేశపెట్టిందన్నారు. వీటి మూలంగా కార్పొరేషన్‌కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఏజెంట్లకు ఇబ్బంది కలిగే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయం సాధించిందని తెలిపారు. ఈ మహాసభల్లో నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, అద్దంకి డివిజన్ నాయకులు కాలే భాష, నర్రా వెంకటేశ్వరరెడ్డి, హజరత్ రెడ్డి, రాజేశ్వరా చారి, మాల్యాద్రి కనిగిరి ఎస్ఓ నాయకులు కే.అనూక్, పి.ప్రభాకర్, ఆర్.సుబ్బరాయుడు, ఎం.వెంకటేశ్వర్లు, వీర అంకయ్య మహేష్, ఎం.మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజశేఖర్

ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఉప్పుగుండూరులోని ఎరువుల దుకాణాల్లో ఎస్ఐ షేక్ రజియా సుల్తానా మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ల లైసెన్సులు, ఇన్‌వాయిస్, భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్, డిబిటి మిషన్‌లోని స్టాకును పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా అధికంగా ఎరువులు స్టాక్ ఉన్నా, అధిక ధరలకు అమ్మినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులను హెచ్చరించారు.

దర్శి: సిఐ వై.రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఆయా షాపులలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాలలో యూరియా నిల్వలు ఉన్న ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు.

దర్శిలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ .రామారావు

కొత్తపట్నం: కొత్తపట్నంలోని ఎరువుల షాపును ఎస్సై వి.సుధాకర్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, అమ్మకాలు, గోడౌన్‌లో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమోనియం సల్ఫేట్ ఎరువును సరఫరా చేసిన శ్రీ శ్రీనివాస ఏజెన్సీ గడువు పూర్తయిందని, 18 బస్తాల ఎరువును అమ్మవద్దని ఆదేశించారు. డీలర్ ప్రసాద్‌కు నోటీసులు జారీ చేశారు. ఈయన వెంట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి.కిషోర్ బాబు ఉన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండలో మంగళవారం ఎరువుల దుకాణాలను ఎస్సై బి.మహేంద్ర ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు వివరాలు పరిశీలించారు. ఎరువులు కొరత ఉందని రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు అందజేయాలన్నారు. ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉప్పుగుండూరులో తనిఖీ చేస్తున్న ఎస్ఐ రజియా సుల్తానా

చీమకుర్తి: పట్నంలోని ఎరువుల దుకాణాలలో అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. యూరియా నిల్వల తనిఖీలలో భాగంగా మంగళవారం చీమకుర్తి సీఐ ఎం.సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి డివి భాస్కర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో ఎరువుల స్టాకు , రికార్డులు, అమ్మకాలు, ధరల బోర్డులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్రీహరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏవో కాశీవిశ్వనాద్ హెచ్చరించారు. ఎస్ఐ బి.మహేంద్రతో కలిసి ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్నటువంటి ఎరువుల రెజిస్టర్స్ పరిశీలించారు.

చీమకుర్తిలో తనిఖీ చేస్తున్న సీఐ సుబ్బారావు

రెండు లారీలు ఢీ.. డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు సమీపంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై మంగళవారం రాత్రి ముందు వెలుతున్న లారీని, వెనుక నుంచి వస్తున్న మరో లారీ ఢీకొనడంతో తమిళనాడుకు చెందిన డ్రైవర్ ఆర్.మురుగన్(36) మృతి చెందాడు. గాయాలైన డ్రైవర్‌ను టోల్ గేట్ అంబులెన్స్ ద్వారా నరసరావుపేటకు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. రహదారిపై ముందుగా వెలుతున్న లారీ ఒక్కసారిగా స్లో చేయటంతో, వెనుకాల లారీ అతివేగంగా వస్తు ఢీకొంది. దీంతో డ్రైవర్ మురుగన్ స్టీరింగ్ వద్ద ఇరుక్కుపోయాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ పట్టాభిరామయ్య, సిబ్బంది గడ్డపలుగులతో డోర్లు పగలగొట్టి మురుగన్‌ను బయటికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధ్వంసమైన లారీ

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని చిన్నారుట్ల గ్రామ సమీపంలో మంగళవారం చెట్టుకు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండలానికి చెందిన ముక్కెర సాయి కుమార్‌గా పోలీసులు గుర్తించారు. చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. దోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయికుమార్

కారు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి : గుర్తుతెలియని కారు రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొట్టిన ఘటనలో తలకు బలమైన గాయాలైన ఘటన మంగళవారం శ్రీనగర్ మొదటి లైన్ కెనరా బ్యాంక్ వద్ద జరిగింది. ముండ్లమూరు మండలం వేములబండ గ్రామానికి చెందిన కె.అంజమ్మ కెనరా బ్యాంకులో వ్యక్తిగత పనులు కోసం రోడ్డు దాటుతున్న సమయంలో మేదరమెట్ల వైపు నుంచి పట్టణంలోకి వస్తున్న కారు ఆమెను ఢీకొంది. స్థానికులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించడంతో క్షతగాత్రురాలను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసుల కేసు నమోదు చేశారు.

రైతు బజార్ పరిశీలన

ప్రజాశక్తి-దర్శి

దర్శిలో రైతు బజార్ నిర్మాణ పనులను దర్శి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత సాగర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఈ రైతు బజార్‌ను త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొని రావలసినదిగా అధికారులను కోరారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, ఒంగోలు అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ వరలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్‌కుమార్, దర్శి మార్కెట్ యాడ్ సెక్రెటరీ ఫణి భూషణ్, కూటమి శ్రేణులు ఉన్నారు.

పరిశీలిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-తాళ్ళూరు : తాళ్లూరు మండలం బొద్దికూరపాడు గ్రామంలోని రామాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం వినాయక చవితి పండుగ ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రకృతికి అనుగుణంగా వినాయక చవితి పండుగను ఎలా జరుపుకోవాలి అనే అంశంపై బాలబాలికలకు చిత్రలేఖనం పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. సరస్వతి మినీ గ్రంథాలయం నిర్వాహకురాలు వై.పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు, గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి పెద్దపీట

మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్

ప్రజాశక్తి - నగరం

మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. నగరంలోని ఎస్‌విఆర్‌ఎం కళాశాల ప్రాంగణంలో స్త్రీ శక్తి విజయోత్సవసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఆడబిడ్డలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకువచ్చి వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడి వ్యాపారాలు చేసుకొనేలా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మహిళల అభ్యున్నతికి కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఐదు రకాల బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి దాదాపు రెండు వేల కోట్ల రూపాయాల భారం పడనున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదికి 2.5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్‌విఆర్‌ఎం కళాశాలలో బిసిఎ తృతీయ సంవత్సరం చదువుతున్న నాగిడి గాయత్రి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కయాకిన్ అనే వాటర్ స్పోర్ట్స్ లో అద్వితీయ ప్రతిభ కనబరిచి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించి కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచిన సందర్భంగా మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు, పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్, జనసేన పార్టీ రెపల్లె నియోజకవర్గం సమన్వయకర్త మత్తి భాస్కరరావు రేపల్లె మార్కెట్ యాడ్ చైర్మన్ మతి అనురాధ, కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ నర్రా కష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్


సహాయనిధి చెర్కు అందజేస్తున్న తిలక్

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పేదలకు మెరుగైన వైద్యం అందించడం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారుడి ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. పర్చూరు మండలం పోతుకట్ల గ్రామానికి చెందిన మున్నంగి మస్తాన్ రెడ్డి అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 1,25,000 చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధి తిలక్ అందజేశారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మోపిదేవి వెంకట రమణారావు

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

మండల పరిధిలోని ఈదుపల్లి గ్రామంలో సొసైటీ మాజీ చైర్మన్, కీర్తిశేషులు చింతల వెంకయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చింతల ఓం రవి, కుమార్తె కమల ఏర్పాటు చేసిన చింతల వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కీర్తిశేషులు వెంకయ్యతో తనకు ఉండ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలకు వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందించడం మంచి ఆలోచనని తెలిపారు. అనంతరం ఇటీవల విషజ్వరంతోమృతిచెందిన తుమ్మల సుబ్బారావు మరియు అతని భార్య మహాలక్ష్మి కుటుంబ కుటుంబలను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరం ఎంపిపి చింతల శ్రీకష్ణయ్య, మాజీ ఎంపిపి ప్రసాదం వాసుదేవరావు, గ్రామ సర్పంచి చింతల పవన్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నూతన కమిటీ ఇదే

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

పల్లపట్ల ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 2వ మహాసభ రేపల్లెలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల కాలంలో పల్లపట్ల ప్రాజెక్ట్ పరిధిలో చేసిన పోరాటాలు, సమస్యలపై చర్చిం చారు. అనంతరం 18 మందితో నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాడు కే.జాన్సీ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లకు వేతనాలు పెంచాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రాజెక్ట్ పరిధిలోని చెరుకుపల్లి మండలంలో ఇద్దరికీ ప్రమోషన్ ఇవ్వకుండా 2 సంవ త్సరాల నుంచి ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. అర్హులైన హెల్పర్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మహాసభలో పల్లపట్ల ప్రాజెక్ట్ పరిధిలో వర్కర్స్, హెల్పర్లు, సిఐటియు నాయకులు కొప్పుల. గోపి,కే.రమేష్,జి.మరియదాసు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే..

అధ్యక్షురాలుగా వై. మేరీమణి, కార్యదర్శిగా మల్లేశ్వరి కోశాధికారి ఎస్.మంగాదేవి, గౌరవాధ్యక్షుడిగా సిహెచ్.మణిలాల్,ఉపాధ్యక్షులుగా ఎల్.ఉష, అక్కమ్మ, డి.బేబీ రాణి,ఎం.రజనీ గాయత్రి,సహాయ కార్యదర్శులుగా సంతోషకుమారి, జి.వాణి చైతన్య, ఎస్‌కె.మోహిన్, తిరుపతమ్మ ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న పిల్లలమర్రి బాలకృష్ణ

హామీలు అమలు చేయాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ

ప్రజాశక్తి- చీరాల

చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో పి. కొండయ్య అధ్యక్షతన చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్య మంత్రి చంద్ర బాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే ఈ సంవత్సరం కూడా కొత్త హామీలు ఇచ్చారని విమర్శించారు. నేత నేస్తున్న ప్రతి చేనేత కార్మికుడికి, అనుబంధ ఉపవత్తుల వారికి నేతన్న నేస్తం కింద రూ.25 వేలు వంతున అందించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి మురుగుడు సత్య నారాయణ మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్‌లో కేటాయించిన రూ.5 కోట్లు విడుదల చేయలేదన్నారు. ఈ ఏడాది కూడా కేటాయించిన నిధులు ఇంకా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు రావాల్సిన రూ.156 కోట్ల రాయితీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గద్దె హేమసుందర బాబు, ఐవి.ప్రసాద్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంకరాజు

శారద

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని కెఅండ్ ఎంకె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎ(ఫిజికల్ డైరెక్టర్)గా పని చేస్తున్న తన్నీరు అంకరాజు, సూరవరపుపల్లి ప్రాథమిక (ఎస్‌సి) పాఠశాల ప్రధానోపాధ్యారాలు శారద జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైనట్లు స్థానిక ఎంఇఒ సిహెచ్. గోపి తెలిపారు. వీరు ఈనెల 5న ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నట్లు ఎంఇఒ తెలిపారు.

రూ.2.90 కోట్లతో అభివృద్ధి పనులు : మంత్రి

ప్రజాశక్తి -రేపల్లె

రేపల్లె పట్టణంలో రూ.2.90 కోట్ల రూపాయల నిధులతో పలు అబివృద్ధి పనులను చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని అభివద్ధి పనులను మంగళవారం మంత్రి ప్రారంభించారు. తొలుత 2వ వార్డులో రూ.14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అనగాని సత్యప్రసాద్ పార్కును ప్రారంభించారు. పార్కులో చేపట్టిన అభివద్ధి పనులను గురించి అధికారులతో చర్చించారు. వాకింగ్ ట్రాక్, లైటింగ్, ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు, ఆహ్లాదకరంగా ఉండే గ్రీనరీ సౌకర్యాలు త్వరితన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలన్నారు. అనంతరం 27, 28 వార్డులలో కోటి రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ప్రారంభించారు. రూ.కోటి రూపాయల నిధులతో చంద్రమౌళి పార్కు నుంచి పేటేరు వరకూ 2.5 కిలోమీటర్ల పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. 9వ వార్డులోని అన్న క్యాంటీన్ వద్ద రూ.10.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. చంద్రమౌళి పార్కులో రూ.26 లక్షల రూపాయల నిధులతో రీ మోడలింగ్ చేసిన పనులను, డిగ్రీ కాలేజ్‌లో రూ.25 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. అనంతరం 13వ వార్డులో ఎఎస్‌పి హిల్స్ లో రూ.45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సిసిరోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కష్ణ పశ్చిమ బెల్ట్ ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్‌రావు, మంత్రి సోదరుడు శివప్రసాద్, గూడపాటి శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, మంత్రి వ్యక్తిగత సహాయకుడు ధర్మ తేజ, ఆర్‌డిఒ రామలక్ష్మి, డిఎస్‌పి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహశీల్దారు శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రామకష్ణ, మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్

ప్రజాశక్తి 5
బుధవారం 3 సెప్టెంబర్ 2025

ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మెగా డీఎస్సీ-2025 ద్వారా ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి మంగళవారం నాడు మరో 19 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. జిల్లాకు రెండో విడత మంజూరు చేసిన 19 పోస్టులకు సంబంధించి 1:1 దామాషాలో ఈ ప్రక్రియ చేపట్టారు. తొలి దశలో జిల్లాకు మంజూరయిన 657 పోస్టులకు 1:1 ప్రాతిపదికన గత శనివారం నాటికి ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియను డీఎస్సీ జిల్లా పరిశీలకులు, విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ తెహెర సుల్తానా, ఎ.కిరణ్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి గావించారు. ఆ 657 పోస్టులకు గానూ ముగ్గురు అభ్యర్థులు ఇతర ఉద్యోగాల్లో కొనసాగుతున్నందున తాము ఈ పోస్టులకు రాలేమని రాతపూర్వకంగా ఇచ్చారు. కాగా జిల్లాకు రాష్ట్ర విద్యా శాఖ మరో 19 పోస్టులు మంజూరు చేస్తూ.. వాటికి సంబంధించిన జాబితా, జిల్లా విద్యా శాఖకు సోమవారం రాత్రి పంపింది. జాబితాలో ఉన్న అభ్యర్థులకు మొబైల్ ద్వారా మెసేజ్ పంపడంతో మంగళవారం మధ్యాహ్నం జిల్లా విద్యా శాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో చెరువుకొమ్ముపాలెంలోని శ్రీ సరస్వతి కళాశాల ప్రాంగణంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, డిసిఇబి సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ డిఇఒ చంద్రమౌళేశ్వరరావు, ఎంఇఒలు టి కిషోర్‌బాబు, కె.శివాజీ, బి.నాగేంద్రవదన్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నక్కల గిరిజనులు

నక్కల గిరిజనులకు శాశ్వత గృహాలు నిర్మించాలని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డుపై దుర్భర జీవితాలు గడుపుతున్న నక్కల గిరిజనులకు శాశ్వత గృహాలు నిర్మించాలని, వారి పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. నక్కల గిరిజనులకు శాశ్వత గృహాలు నిర్మించాలని నక్కల గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి నక్కల గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. రాణెమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటినా నక్కల గిరిజనులకు కూడు, గూడు మౌలిక వసతులకు నోచుకోలేదని, రోడ్డు మీదనే జీవనం సాగిస్తున్నారని చెప్పారు. పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణే కారణమని తెలిపారు. ఒంగోలు నగరంలోని 55 నక్కల గిజన కుటుంబాలకు కొత్తపట్నం మండలం, అల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో ముంపు ప్రాంతంలో 2008లో ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. ఈ స్థలాలు నివాస యోగ్యం కాదని, వరద ముంపునకు వారు సొంతంగా ఏర్పాటుచేసుకున్న నివాసాలు కొట్టుకుపోయాయన్నారు. మరలా వారు ఒంగోలు నగరంలోని రోడ్లపైనే దుర్భరమైన జీవితాలు కొనసాగిస్తున్నారని నేటికీ వారికి శాశ్వత నివాసాలు నిర్మించలేదన్నారు. వెంటనే వారికి శాశ్వత గృహాలు, వారి పిల్లలకు పాఠశాల, వారి అభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి టి.వెంకటస్వామి, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు పాల్గొన్నారు.

'నవోదయ' కళాఉత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కళా ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యతో పాటు లలిత కళల అభ్యాసం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి బలాన్నిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పియంశ్రీ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి కళాఉత్సవ్/కళా విద్యా వేడుకలు మంగళవారం నాడు ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ నికోబార్, కేరళ, కర్నాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన 165 మంది విద్యార్థులు, వారి అధ్యాపకులతో కలిసి పోటీల్లో పాల్గొన్నారు. తొలుత రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్ సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి.. ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లలిత కళలు విద్యార్థుల మానసిక వికాసం, భావోద్వేగాల నియంత్రణకు మూలస్తంభాలు అని పేర్కొన్నా ఆయన.. టంగుటూరి ప్రకాశం పంతులు జన్మించిన ప్రకాశం జిల్లా ఈ వేడుకలకు వేదిక కావడం గర్వకారణమని అన్నారు.

గౌరవ అతిథిగా నవోదయ విద్యాలయ సమితి (హైదరాబాద్) అసిస్టెంట్ కమిషనర్ బండి చక్రపాణి మాట్లాడుతూ విద్యతో పాటు నత్యం, గానం, చిత్రలేఖనం, శిల్పకళ వంటి లలితకళల అభ్యాసం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి బలాన్నిస్తుందని చెప్పారు. ఒంగోలును వేదికగా ఎంచుకోవడానికి ఇక్కడి సాహిత్య-సాంస్కృతిక నేపథ్యమే కారణమని, ఈ జిల్లా సినీనటి భానుమతి, దర్శకులు టి.కృష్ణ, ముత్యాల సుబ్బయ్య, బి.గోపాల్, శతచిత్రాల నిర్మాత డి.రామానాయుడు, ప్రజానాట్య మండలి వంటి కళాస్రష్టలకు పుట్టినిల్లు అని గుర్తుచేశారు. అనంతరం నవోదయ విద్యాలయ సమితి విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ప్రభాకరరెడ్డి, నవోదయ విశ్రాంత ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ సి.శివరామ్ మాట్లాడారు. ఈ సందర్భంగా 11వ తరగతి విద్యార్థిని కుమారి నేహా భరతనాట్యం అలరించింది.

ఒంగోలులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జేసీబీతో కాలువలో పూడికలు తీస్తున్న దృశ్యం

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో కమిషనర్ కె.వెంకటేశ్వర్లరావు ఆధ్వర్యంలో ఐదు శానిటరీ డివిజన్లలో 5 జెసిబిలు, 10 ట్రాక్టర్ల సహాయంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఒకటో శానిటరీ డివిజన్, 60 అడుగుల రోడ్డులో పోతురాజు కాలువ నుండి ఆర్‌టిసి బస్టాండ్ వరకు పెద్ద కాలువల్లో పూడికను తొలగించారు. రెండో శానిటరీ డివిజన్, పేర్నమిట్ట పాలకేంద్రం నుండి రాజీవ్ నగర్ వరకు కాలువల్లో పూడికను తొలగించారు. 3వ శానిటరీ డివిజన్, 29వ డివిజన్ రాజపానగల్ రోడ్డు, 13వ అడ్డురోడ్డు నుంచి జయరాం హాల్ వరకు కాలువల్లో పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. 4వ శానిటరీ డివిజన్, భాగ్యనగర్ 5వ లైన్, రిమ్స్ ముందర కాలువల్లో పూడికను తొలగించారు. 5వ శానిటరీ డివిజన్, 48వ డివిజన్ కరవాది డొంక పెద్ద కాలువ పూడిక, జంగిల్ క్లియరెన్స్ డ్రైబ్రిస్ తీయటం, 9వ డివిజన్‌లోని పులివెంకటరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీ మరియు కొప్పోలులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. అన్ని శానిటరీ డివిజన్లలో ఎలో స్ప్రే చేశారు. ఈ డ్రైవ్‌ను నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వర్లరావుతో పాటు అసిస్టెంట్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పర్యవేక్షించారు.

వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు, గ్రామస్తులు

వేములపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఒంగోలు నుంచి యం వేములపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలని మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి మంగళవారంనాడు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ వేములపాడు గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, దాని చుట్టుపక్కల తిమ్మిది గ్రామాల వారు వైద్యం కోసం ఆస్పత్రికి వస్తారని తెలిపారు. కానీ ఉదయం వస్తే మళ్లీ సాయంత్రం దాకా బస్సు సౌకర్యం లేదన్నారు. అలాగే గ్రామం నుండి ఉదయం వెళ్ళిన వారు మధ్యాహ్నం బస్సు లేనందున సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని తెలిపారు. ఆర్టీసీ డిఎం మాట్లాడుతూ పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, గ్రామస్తులు ఏ నర్సయ్య, ఏ వెంకటరత్నం, బి.వెంగళరావు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య పాల్గొన్నారు.

9 కేంద్రాల్లోనే పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకు కొనుగోళ్ల ప్రక్రియకు సంబంధించి.. మంగళవారం నాడు నల్ల రేగడి నేలల పరిధిలోని ఒంగోలు 1, 2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లోనూ, కాగా లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కందుకూరు-1లో మాత్రమే కొనుగోలు సాగింది. కనిగిరి, డిసి పల్లి, కలిగిరి, కందుకూరు-2లలో పరిమితి పూర్తయ్యిందని కొనుగోలు నిలిపివేశారు. ఈ రోజు రెండు రీజియన్ల పరిధిలో 5179 బేళ్లు రాగా 3866 కొనుగోలు చేశారు. వివిధ కారణాలు చూపి 1313 బేళ్లు తిరస్కరించారు. బ్లాక్ సాయిల్ రీజియన్ పరిధిలో 4463 బేళ్ల ఆక్షన్‌కు తేగా 1083 బేళ్లు తిరస్కరించారు. ఇక్కడ కిలో గరిష్ఠంగా రూ.302 పలకగా, కనిష్ఠంగా కిలోకి రూ.120 మాత్రమే దక్కింది. కాగా లైట్ సాయిల్ పరిధిలోని రెండు వేలం కేంద్రాల్లో 716 బేళ్లు వేలానికి తేగా 486 బేళ్లు కొనుగోలు చేసి వివిధ కారణాల పేరుతో 230 (26 శాతం) బేళ్లు తిరస్కరించారు. ఇక్కడ కిలో గరిష్ఠంగా రూ.299 పలకగా, కనిష్ఠంగా కిలో రూ.30కి దిగజారింది. సగటున రూ.150.32 పలికింది.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే, ఒడా ఛైర్మన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేక్ కట్ చేస్తున్న జనార్దన్, రియాజ్, రవిశంకర్

జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను ఒంగోలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, ఉమ్మడి ప్రకాశం జనసేన పార్టీ అధ్యక్షులు, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూపు అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ కేకును కోసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఇటువంటి పుట్టిన రోజు మరెన్నో జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ముఖ్య అతిథులుగా 50వ డివిజన్ నెహ్రూ కాలనీలో జనసేన యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. తరువాత జనసేన పార్టీ నాయకులు పర్వత రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. 31వ డివిజన్ సీతారాంపురంలోని సమత వద్ధాశ్రమంలో డివిజన్ అధ్యక్షులు అంకబాబు ఆధ్వర్యంలో కేకు కోసి అన్నదానం చేశారు. తదనంతరం పేస్ కాలేజ్ వద్ద జనసేన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేకును కోసి డిజె సౌండ్స్‌తో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. 9వ డివిజన్ కొత్త బైపాస్ వద్ద డివిజన్ అధ్యక్షులు నరసింహారావు ఆధ్వర్యంలో, 12వ డివిజన్ మరాఠీ పాలెంలో జనసేన నాయకులు జగతాపి మహేష్ ఆధ్వర్యంలో, 14వ డివిజన్ సంతపేటలో డివిజన్ అధ్యక్షులు మోహన్, పలు డివిజన్ల అధ్యక్షుల ఆధ్వర్యంలో కేకును కోసి పంపిణీ చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డులోని బొమ్మరిల్లులో జనసేన నాయకులు సురేష్ అగరం, వినోద్, అజయ్ ఆధ్వర్యంలో కేకును కోసి నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కష్ట, ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, పలు డివిజన్ల అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఆలా నారాయణ, సుధీర్ పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కి మంత్రి స్వామి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అమరావతిలో మంగళవారం నాడు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్వామి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వికలాంగుల విభాగం జిల్లా నాయకులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య , పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం పాపారావు, మిక్కిలి ప్రసాద్ రావు, యారం శేఖర్ బాబు, జిలకర్ర ఉమా చంద్ర, ప్రకాష్ పసుపులేటి శ్యామ్యూల్ పాల్గొన్నారు.

బాపట్లలో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

అద్దంకి : కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి అద్దంకి నియోజక వర్గ ఇన్‌చార్జి అడుసుమల్లి కిషోర్ బాబు ఆధ్వర్యంలో రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెల్లో రాజశేఖర రెడ్డి పాలన చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరే సురేంద్ర నాథ్, నలగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయం వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి కార్యకర్తలతో ఆపార్టీ మండల కన్వీనర్ కటారి అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న రాజశేఖరరెడ్డి, వంగవీటి మోహన రంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం నెహ్రు కాలనీలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి మధుసూదన్ రెడ్డి, వైసిపి మండల నాయకులు తోకల కష్ణమోహన్, కోటా శ్రీనివాసరావు, వై.హరిప్రసాద్, తులసి శివ నాగేశ్వరరావు, ముప్పాళ్ళ రాఘవయ్య, జెట్టి చంద్రం, ఎం.జగన్నాథం, తులసి శివ నాగేశ్వరరావు, తులసి నాగమణి, వట్టెం విజయ, కంచనపల్లి రమేష్, జంగా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల : దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివద్ధికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. వైఎస్ఆర్ వరర్ధంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోత్తూరి సుబ్బయ్య, రైతు సంఘం నాయకుడు కావూరి రమణారెడ్డి, వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ పట్టణ, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

పంగులూరు : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పంగులూరు, ముప్పవరం ,భగవాన్ రాజుపాలెం ,బూదవాడ, అలవలపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఎఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అన్నదానం నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి నాయకులు స్వయంపు హనుమంతరావు, ఎస్‌సి సెల్ మండల కన్వీనర్ సందిపోగు రవీంద్ర, గాదే బ్రహ్మారెడ్డి, రమణారెడ్డి, వెంకట రామిరెడ్డి, ముప్పవరం సర్పంచి సాంబశివరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రమేష్

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-అద్దంకి

హెచ్‌ఐవి/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణంలో క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్ల యొక్క పాత్ర చాలా కీలకమని అద్దంకి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ రమేష్ తెలిపారు. ఆషాడే పురస్కరించుకొని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకత వ్యూహం దిషా ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఇంటర్ స్పైడర్ ఐఇసి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హెచ్‌ఐవి/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల మరణాలు తగ్గించడం, వారికి వైద్య సేవలపై సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ఆశా వర్కర్లపై ఉందన్నారు. వైద్య సేవలు అందించేందుకు గహాలను సందర్శించినప్పుడు ప్రజలకు హెచ్‌ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సోకుతుందనే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి హెల్ఫ్ టిఐ ఔట్రిచ్ వర్కర్స్ దుర్గాభవాని, లక్ష్మీ తేజస్విని, హెచ్ఇఒ నాగేశ్వరావు, ఎస్‌కె.సత్తార్, హెల్త్ సూపర్ వైజర్ కన్యాకుమారి,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల మృతిపై ఎస్ఐ విచారణ

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో ఓ రైతుకు చెందిన కోళ్లు విషప్రయోగంతో మతి చెందినట్లుగా అందిన సమాచారం మేరకు ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఓ రైతు తన 20 చెట్ల భూమిలో కోళ్లు పెంచుకుంటున్నాడు. వాటికి సరైన రక్షణ లేకపోవడంతో అడవి జంతువు దాడి చేసి కోళ్లను చంపినట్లుగా గుర్తించారు. చనిపోయిన కోళ్ల రేపల్లె మండల తహాశీల్దారు శ్రీనివాసరావు తండ్రికి చెందినవిగా ఎస్ఐ వివరించారు. అడవి జంతువు దాడిలో 11 కోళ్లు మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మరో మూడు కోళ్లు దాడిలో గాయపడినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాద భరితంగా మారిన విద్యుత్ స్తంభం ఇదే...

శిథిలావస్థలో విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి- కొల్లూరు

కొల్లూరు గ్రామం నుంచి తెనాలి వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఓ స్తంభం శిథిలావస్థకుకు చేరింది. అది సర్వీసు వైర్లతో పిచ్చుకు గూడుగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందోనని స్థానికులు అందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ కొల్లూరు గ్రామంలో గుంట పునుగు చెట్టు దగ్గర విద్యుత్తు తీగలు ప్రమాదం కరంగా ఉన్నట్లు తెలిపారు. తెనాలి వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న ఈ స్తంభం ప్రమాద అంచుల్లో ఉందన్నారు. ఏ నిమిషములోనైనా స్తంభం విరిగి మెయిన్ రోడ్డు పై పడే అవకాశం ఉందన్నారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు శ్రీను, వెంకట్రావు, యామని, లలిత కుమారి కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ పాధ్యాయులుగా ఎంపికయ్యారు. మండల పరిధిలోని వేటపాలెం, కటారివారిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జరుబుల శ్రావణి, బూసం లలితాంబ, వడ్డెసంఘం ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోపూరి రంగారావు, నాయనపల్లి ఎంపిపి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తెలగతోటి ఇందిర జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖాధి కారి, కలెక్టరు ఇతర ఉన్నత అధికారుల చేతుల మీదుగా వారు ఉత్తమ అవార్డులు అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింజల శ్రీనివాసరావు, గుగ్గిలం శ్రీమన్నారాయణ, యుటిఎఫ్ కార్యవర్గం, సభ్యులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎంఇఒలకు కూడా అభినందనలు తెలిపారు.

జరుబుల శ్రావణ

భూసం లలితాంబ

తెలగతోటి ఇందిరా

పోపూరి రంగారావు

నిబంధనలకు పాతర..

- అటు బడి.. ఇటు మసీదు.. పక్కనే బార్ షాపు ఏర్పాటు
- మతపెద్దల అసహనం
- పిల్లల్ని బడికి పంపేందుకు తల్లిదండ్రుల ఆందోళన

మసీదుకు సమీపంలో ఏర్పాటు చేసిన బార్‌అండ్ రెస్టారెంట్

ప్రజాశక్తి- చీరాల

ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరు చీరాలలో తీవ్ర దుమారం రేపుతోంది. ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రం, మరోవైపు విద్యార్థులకు భవిష్యత్తును అందించే పాఠశాల ఉండగా వాటికి అతి సమీపంలోనే ఓ బార్ షాపు ఏర్పాటు చేయటం పట్ల స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది.చీరాల మసీదు సెంటర్లో ప్రొవిజినల్ లైసెన్స్ పేరుతో వెలసిన ఈ బార్ అండ్ రెస్టారెంట్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పాఠశాలలు,దేవాలయాలు, మసీదులు వంటి ప్రార్థనా స్థలాలకు కనీస దూరంలో మద్యం దుకాణాలు ఉండకూడదు. ఇక్కడ ఈ నిబంధనలు గాలికి వదిలేశారు. మసీదు నుంచి సుమారు గా 70 మీటర్ల దూరంలోనే బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇక్కడ బార్‌కు అనుమతి ఎలా ఇచ్చారు అంటూ ప్రజలు, మత పెద్దలు ప్రశ్నిస్తున్నారు. పిల్లలను బడికి పంపించాలంటేనే భయంగా ఉందని, ఎప్పుడు ఎవరు వచ్చి ఏ విధంగా ప్రవర్తిస్తారోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు వారి మానసిక ఎదుగుదలపై మద్యం ప్రభావం పడుతుందేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. విద్యా కేంద్రాల పక్కన మద్యం షాపులు ఏర్పాటు చేయడం ఏ మాత్రం సరికాదు అంటున్నారు. నిబంధనలు ఉల్లఘించిన ఏర్పాటు చేసిన బార్‌ను తొలగించాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

నిబంధలు ఏమి చెబుతున్నాయి....

మద్యం దుకాణాల ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. విద్యాసంస్థలు, మతపరమైన ప్రదేశాలు, ఆసుపత్రులు, మరియు రద్దీ ఎక్కువగా ఉండే బస్‌స్టాపులకు నిర్ణీత దూరంలో మాత్రమే బార్లు, మద్యం షాపులు ఏర్పాటు చేయాలి. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో 100 మీటర్లు, జాతీయ రహదారులకు 500 మీటర్లు ఉండాలి. చీరాల మసీదు సెంటర్లో ఈ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. మసీదుకు కేవలం 70 మీటర్ల దూరంలోనే బార్‌కు అనుమతులు ఇచ్చారు.

మత పెద్దల అసహనం

మసీదుకు సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని మత్త పెద్దలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బార్ ఏర్పాటు వలన సమస్యలు వస్తామయని ప్రభుత్వం, అధికారులు స్పందించి మసీదు ప్రక్కన మద్యాన్ని విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమాధానం దాట వేసిన ఎక్సైజ్ సిఐ

మసీదు సెంటర్‌కు సమీపంలో ఏర్పాటు చేసిన బార్ అండ్ రెస్టారెంట్‌కు ప్రభుత్వ అనుమతులు అన్ని ఉన్నాయా? ఎన్ని మీటర్లు పరిధిలో ఏర్పాటు చేశారు అని ప్రజాశక్తి ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావును ఫోన్ ధ్వారా వివరణ కోరగా తర్వాత మాట్లాడతానని ఫోన్ పెట్టేశారు.

పాఠశాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి

రమాదేవి. ఎంఇఒ



మద్యం దుకాణాలు పాఠశాలలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. లేకుంటే వాటి ప్రభావం పాఠశాలకు వచ్చే విద్యార్థులపై పడే అవకాశం ఉంది. తద్వారా విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అయ్యే ప్రమాదం ఉంది. దీన్ని మరోచోటికి మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

బర్లీ పొగాకు రైతుల ఖాతాల్లో నగదు జమ

సిఎం చంద్రబాబుకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సంక్షోభంలో చిక్కుకున్న నల్లబర్లీ పొగాకు రైతు కుటుంబాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగులు నింపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బర్లీపొగాకు రైతులకు తొలి విడతగా రూ.22 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన తెలిపారు. బర్లీపొగాకు రైతు శ్రేయస్సును కాంక్షించి, రైతులకు వెన్ను దున్నుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. పంట చేతికొచ్చాక పొగాకు కంపెనీలు కొనుగోలు చేయడంలో తాత్సారం చేసి ముఖం చాటేసినట్లు తెలిపారు. దీంతో రైతు కుటుంబాల్లో తీవ్ర అలజడి నెలకొందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఆసమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగిందే తడవుగా రైతులను ఆదుకునేందుకు సంచలన నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. మనో వేదనతో కుంగిపోతున్న రైతుల్లో ప్రభుత్వ నిర్ణయంతో ఆనందం వెల్లి విరిసిందన్నారు. కూటమి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతు చరిత్రను తిరగరాసిందన్నారు. బాపట్ల, ప్రకాశం, గుంటూరు,

పల్నాడు జిల్లాల్లో 46 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శరవేగంగా కొనుగోలు ప్రక్రియను చేపట్టినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కిచ్చేందుకు బర్లీ రైతులకు నగదు విడుదల చేసి బ్యాంకు ఖాతాలో జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. రైతు కుటుంబాల్లో ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -రేపల్లె

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. జనసైనికులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, జనసేన పార్టీ నాయకుడు అల్లం శెట్టి నరేష్ బాబు, జనసేన లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బారావు, లాయర్‌గిరిధర్, మలిశెట్టి సాయి పాల్గొన్నారు.

పర్చూరు: పర్చూరు లోని బొమ్మల సెంటర్‌లో జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. చిలకలూరిపేట రోడ్‌లోని జనసేన కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. 25 మంది రక్తదానం చేశారు. అనంతరం

రేపల్లెలో కేక్ కట్ చేస్తున్న మంత్రి అనగాని సత్య ప్రసాద్

ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. బొమ్మల సెంటర్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ కార్పొరేషన్ ఛైర్మన్ విజయకుమార్, జనసేన పార్టీ నాయకులు చిరంజీవి, కారంపూడి సందీప్ తేజ, దీర్ఘాల రమేష్, తులసి చంటి, మండల అధ్యక్షుడు విన్నకోట అజయ్, కందా సురేంద్ర, ఒగ్గిసెట్టి నరసింహం,మణికుమార్, కుమార్ పాల్గొన్నారు

బాపట్ల: జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా వైద్యశాల, పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు, పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్థ, టిడిపి మైనారిటీ అధ్యక్షుడు, రైల్వే బోర్డు మాజీ సభ్యులు సయ్యద్ మోసిన్ నియాజీ , చందోలు శివాలయం చైర్మన్ పరిమి రామకృష్ణ సాయి బాబు, టిడిపి నాయకులు మస్తాన్ బేగ్ , జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్, పిట్టలవానిపాలెం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిడుగు విజయ మాధురి, మనలి చైతన్య, సలీం, ఆరిఫ్, మీరా, అహ్మద్, సయ్యద్ అన్సారీ,మెండు నాగ కిషోర్,శీనివాసరావు పాల్గొన్నారు.

పంగులూరు : జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భ:గా నాయుడు యూత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన నేతలు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, నాయుడు యూత్ నాయకులు భాను తదితరులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్లకు 'వాహన మిత్ర' అమలు చేయాలి

సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్

ప్రజాశక్తి-బాపట్ల

ఆర్‌టిసి ఆబస్సుల్లో మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణంతో ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆటో వర్కర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్ తెలిపారు. బాపట్ల పాత బస్టాండ్ ఆటో స్టాండ్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, వర్కర్లు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మజుందర్ మాట్లాడుతూ ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం ద్వారా రూ.25000 ఇవ్వాలన్నారు. ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచిదేనని, అయితే ఆటోడ్రైవర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇంటర్ డిగ్రీ పీజీ ఉన్నత చదువులు చదువుకున్న యువకులు గత 20 యేళ్ళు గా ఆటో డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు.ఉచిత బస్సు పథకానికి ఆటో డ్రైవర్లు వ్యతిరేకం కాదని తెలిపారు. ఆటో డ్రైవర్లతో చర్చించకపోవడం అంటే ఆటో డ్రైవర్లను రోడ్డున పడేయడమేనన్నారు.కరోనా అనంతరం

ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

రవాణారంగం తీవ్రంగా దెబ్బతిన్నది, కిరాయిలు లేక దినదిన గండంగా జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు ఉచిత బస్సు పథకం వల్ల ఉపాధి కోల్పోతున్నారు. మహిళల ఉచిత బస్సు పథకానికి క్యాబినెట్ ఆమోదం తీసుకునేటప్పుడే ఆటోడ్రైవర్లకు ఉపాధికి నష్టం కలగకుండా ఎలా ఆదుకోవాలో నిర్ణయం చేస్తే బాగుండేదని తెలిపారు. ఆటో డ్రైవర్లకు జరిగే నష్టానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి అంచనాలు లేవని ప్రభుత్వ చేసే ప్రకటనల ద్వారా అర్థం అవుతుంద న్నారు. రాష్ట్రంలో సుమారు 12లక్షల మంది ఆటో డ్రైవర్లు, ఫ్రీ బస్సు పథకంతో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు సత్వరమే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆటో కార్మికులను ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరాజు , సిఐటియు పట్టణ నాయకుడు కె.శరత్, బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామకష్ణ, శ్రీనివాసరావు,బ్రహ్మం, అంజిపలి,చరణ్, గోపి,విజయేంద్ర, సముద్రాలరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రంగారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మరియదాసు, నాని, వీరారెడ్డి, శ్రీనివాస్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

కరాటేపై శిక్షణ ఇస్తున్న అధికారులు

కరాటేతో ఆత్మ రక్షణ : ఎస్ఐ

ప్రజాశక్తి- చీరాల

విద్యార్థి దశనుంచే విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ఎదగాలని తద్వారా మానసిక ఒత్తిడికి గురికాకుండా సమాజంలో ధైర్యంగా జీవించవచ్చునని ఈపురుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్‌పి తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్‌పి మోయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బందం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఈపురుపాలెంలోని తేజా స్కూల్ ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు శక్తి యాప్, గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్, హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112 ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరైనా ఇబ్బంది పెడితే తల్లిదండ్రులు, గురువులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మరాదన్నారు. సైబర్ నేరాలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శక్తి బందం ఎ.హరి బాబు, కానిస్టేబుళ్లకె. సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రికవరీలో పురోగతి సాధించాలి

ప్రజాశక్తి -పర్చూరు

స్త్రీనిధి రికవరీలో పురోగతి సాధించాలని స్త్రీనిధి డిఎం సునీత తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు విఒఎలతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ రికవరీలు తక్కువగా ఉన్న గ్రామ సంఘాల సిసిలు, విఒఎలను రివ్యూ చేస్తూ ఈనెల 10వ తేదీ లోపు పురోగతి సాధించాలని ఆదేశించారు. రుణాల మంజూరు కూడా అప్ ద్వారా సభ్యుల అవసరాలకు అనుగుణంగా మంజూరు చేయాలన్నారు. జీవనోపాధుల గ్రౌండింగ్ జరిగే విధంగా చూడాలన్నారు.రుణాల రికవరీ కూడా మొబైల్ యాప్ ద్వారా చెల్లించే విధంగా సభ్యులందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎటిఎం బి.సతీష్, శ్రీనిధి మేనేజర్ జె.కామేశ్వరి , సిసిలు యు.విజయకుమార్ ,ఎం. శ్రీనివాసమూర్తి, పి. ప్రమీల, జె. నరసింహారావు అకౌంటెంట్ బి.యూన్సీ, విఒఎలు పాల్గొన్నారు.

నూతలపాడులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- పర్చూరు

మండలంలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతాంగం ఎరువులు లేవని అధైర్యపడవద్దని ఎఒ భాస్కరరావు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా నూతలపాడు గ్రామంలో సాగుచేసిన పత్తి పంటను క్షేత్ర స్థాయిలో మంగళవారం పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ అధిక వర్షాలకు పొలంలో నీళ్ల నిలిస్తే వెంటనే బయటకు పంపించాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు, పురుగు మందులు, ఎరువులు వినియోగించుకోవాలన్నారు. ఖర్చు తగ్గించు కోవడం కోసం సేంద్రీయ ఎరువులు వినియోగించు కోవాలన్నారు. ప్రకతి వ్యవసాయం ద్వారా రైతులు నాణ్యమైన పంటల ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని కోరారు. పొగాకు పంట సాగు చేయొద్దని తెలిపారు. ప్రతి పంటలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే

కఠిన చర్యలు తీసుకుంటాం

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలు వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎరువులు, పురుగుమందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ సంబంధించిన పత్రాలు, బిల్లులు మరియు స్టాక్ రిజిస్టర్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో పోలీస్ మరియు వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సష్టించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎరువుల దుకాణంలో పోలీసుల తనిఖీ

జిల్లా ఎస్పీ వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ ఎరువుల కృత్రిమ కొరత సష్టించరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్ ప్రకారమే గోదాములు,దుకాణాల్లో ఎరువులు ఉండాలన్నారు. అలాగే స్టాక్ వివరాలను రైతులకు అర్థమయ్యే రీతిలో నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

వరప్రసాదరావు దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

బాధ్యతగా విధుల నిర్వహణ

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

విధి నిర్వహణలో కె వెంకటరమణ వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ లోని భూ సేకరణ విభాగం పర్యవేక్షకులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వరప్రసాదరావు సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అనంతరం వరప్రసాదరావు, ఆయన సతీమణి కృష్ణకుమారిలను కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ కలిసి సన్మానించారు. ఉద్యోగంలో 43 సంవత్సరాలు మంచి సేవలు అందించి, మంచి వ్యక్తిత్వంతో ప్రసాదరావు మంచి పేరు తెచ్చుకున్నారని కలెక్టర్ చెప్పారు. ఉద్యోగంలో ఉద్యోగ విరమణ సహజమైనని, మానవతా విలువలతో బాధ్యతగా పనిచేయడం ముఖ్యం అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలో మంచి సేవలందించారన్నారు. కుటుంబానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ ,బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు లబ్ధిదారులకు అందజేశారు. టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో 107 మంది లబ్ధిదారులకు 38 లక్షల 38 వేల రూపాయలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్, టిడిపి నాయకులు శింగరాజు రాంబాబు, టివి శ్రీరామ్మూర్తి, జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా వైఎస్ఆర్

వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సంక్షేమ పాలనకు నూతన నిర్వచనం ఇచ్చిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని పలువురు నేతలు కొనియాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మ నందరెడ్డి ,ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి చుండూరు రవిబాబు ,మాజీ శాసన సభ్యులు కసుకుర్తి ఆదెన్న లతో కలసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ బకాయిల రద్దు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 - 104 సేవలు, ఇళ్ల పంపిణీ, ముస్లింలకు రిజర్వేషన్లు, సాగునీటి ప్రాజెక్టులు వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలతో స్వర్ణయుగాన్ని సృష్టించారని గుర్తు చేశారు.ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో వైయస్సార్ చూపిన దఢసంకల్పం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మదిలో చిరస్మరణీయమై నిలిచిపోయిందని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కె.వి.రమణారెడ్డి, వేంకటేశ్వర రావు పాలడుగు రాజీవ్, బొట్ల రామారావు ,ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్ ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బంగారు బాబు ,జిల్లా బిసి సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగిరికంటి శ్రీనివాస రావు , కొత్త పట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మినీ స్టేడియం ఎదురు గల వై.యస్.ఆర్ విగ్రహానికి 15వ డివిజన్ అధ్యక్షులు వీసం బాలకష్ణ సిటీ ప్రచార విభాగం అధ్యక్షులు పిగిలి శ్రీనివాసరావు మాజీ డివిజన్ అధ్యక్షులు ఆనంశ్రీనివాసరెడ్డి నేత్రుత్వంలో నివాళులు అర్పించారు. స్థానిక చర్చ్ సెంటర్ లోని వై. యస్.తో పాటు మాజీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అద్దంకి జాన్ వేస్లీ కి నివాళులు అర్పించారు. గోరంట్ల మల్టీప్లెక్స్ ఎదురు,బలరాం కాలనీ లో ఆర్.టి.సి బస్టాండ్ సెంటర్,కర్నూల్ రోడ్డు సెయింట్ జెవియర్స్ వద్ద మంగమూరు రోడ్డు గాంధీ నగర్ వద్ద వైఎస్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమం లో 4వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ రఫీ, మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు మొహమ్మద్ చాన్ భాషా,3వ డివిజన్ అధ్యక్షులు గున్నా అమర్,48,49 డివిజన్ల అధ్యక్షులు దేవరంపాటి నాగరాజు , గాలం సుబ్బారావు,కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి , జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు పల్నాటి రవీంద్ర రెడ్డి , 45వ డివిజన్ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి,33వ డివిజన్ అధ్యక్షులు షేక్. నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జాన్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ ఏసుపోగు జాన్‌బాబు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పొన్నలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న ఈయన 2008 నుండి కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తూ, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి హోదాల్లో సేవలందించిన ఆయన కృషిని గుర్తించి రాష్ట్ర బాధ్యతలు అప్పగించామని సంఘ నాయకులు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన పత్రికల వారికి తెలిపారు.జీఓ 30, 114 ప్రకారం రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం సాధించడమే ప్రధాన లక్ష్యమని డాక్టర్ జాన్ బాబు పేర్కొన్నారు.

ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన

పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, కె డబ్ల్యూ డి కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రూరల్ వాటర్ సప్లై, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయకపోవడానికి గల కారణాలపై ఆయన సంబంధిత అధికారులను ఆరా తీశారు. పనులు మంజూరైన తర్వాత 45 రోజుల్లో పనులు మొదలుపెట్టి సంవత్సరంలోపు పూర్తి చేయాలన్నారు. కొన్ని శాఖలలో పనులు మంజూరై ఇప్పటివరకు ప్రారంభించని వాటిపై అధికారులను ఆరా తీశారు. పనులు ప్రారంభం కానీ వాటి రద్దుకు ప్రతిపాదన పంపాలని ఆయన అన్నారు. 2023 సంవత్సరం నుండి పనుల మంజూరు, నగదు బదలాయింపులు అన్ని ఆన్లైన్ ద్వారా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో బ్యాంకుల్లో ఉన్నటువంటి అకౌంట్లను రద్దుచేసి వాటిలో ఉన్న మిగులు మొత్తాలను ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే అకౌంట్ కు బదలాయించాలని ఆయన తెలిపారు. మంజూరైన పనులను సంవత్సరంలోపు పూర్తి చేయాలని, అలా పూర్తి కాని పనులు ఆయా పార్లమెంటు సభ్యుల కాలపరిమితి పూర్తయిన తర్వాత 21 నెలలోపు పూర్తి చేయాలన్నారు. నిర్దిష్ట కాలంలోపు పనులు పూర్తికానట్లయితే మిగిలిన పనులను పూర్తి చేసేందుకు నగదును ఏజెన్సీలు భరించాలని ఆయన తెలిపారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి సంబంధిత బిల్లును ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి షోలేం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, పంచాయతీరాజ్ ఎస్సీ రాజన్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వెస్లీ స్ఫూర్తితో పనిచేయాలి

- పోలీసులకు ఎస్పీ దామోదర్ సూచన
- సాల్మన్ కేరీ వెస్లీకి నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరుడైన సాల్మన్ కేరీ వెస్లీని పోలీస్ సిబ్బంది స్ఫూర్తిగా తీసుకొని.. తమ తమ విధుల్లో మరింత నిబద్ధతతో పని చేయాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ సూచించారు. మాజీ సిఎం డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రధాన భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తూ హెలికాప్టర్ ప్రమాదంలో అమరుడైన ఐపీఎస్ అధికారి అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఒంగోలు చర్చి సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, పోలీసు అధికారులు పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ సాల్మన్ కేరీ వెస్లీ పోలీసు శాఖ గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. సమాజ రక్షణ కోసం తన సమయం, జీవితాన్ని త్యాగం చేయడంతో పాటు ప్రాణాలను సైతం అర్పించడం ఆయనకు విధి పట్ల ఉన్న అంకితభావాన్ని

వెస్లీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ దామోదర్

ప్రతిబింబిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరుడైన ఆయనను పోలీసులు స్ఫూర్తిగా తీసుకుని, తమ తమ విధులకు పునరంకితమవాలని పిలుపునిచ్చారు. సాల్మన్ కేరీ గారి కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకష్ణ, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కుమారుడి వర్ధంతి రోజే..

అమరుడైన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ వర్ధంతి రోజైన మంగళవారం నాడే ఆయన తల్లి అద్దంకి కమల వెస్లీ (94) మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని ఒంగోలు మిరియాలపాలెంలో ఉన్న స్వగహంలో ఉంచగా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కమల వెస్లీ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ